Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 300 20 శుక్రవారం డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00

# పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు

తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు

ఇద్దరినీ చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు


తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి



2 లో

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే - కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 19 (తెలంగాణ సమాజం):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.





తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# అంబేద్కర్ కేంద్రంగా రాజకీయ దుమారం

గ్రవర్ణ పార్టీగా, రాజ్యంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోదీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోదీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా...

# పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,డిసెంబర్19(తెలంగాణ సమాజం):** పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

# భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38–ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్–బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# బీఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.

# 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్- అరచేతిలో వైకుంఠమా?

త వారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పొరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్-2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ-కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి- ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి-4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్మూలా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర పి-4 సిద్దాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ అందుకు భిన్నమైంది కాదు. ఆర్థిక హబ్‌లు, హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్, రెండు మెగా పోర్టులు, రీసైక్లింగ్ క్లస్టర్, నౌకా నిర్మాణం, టూరిజం ప్రాజెక్టులు, ఎ.ఐ, డ్రోన్లు.. ఇవన్నీ ప్రైవేట్ కార్పొరేట్ల ప్రాపకం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాస్తా స్పీడ్ ఆఫ్ బిజినెస్‌గా మారిందీ అందుకే. ఇప్పటికే జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్‌గా మార్చింది. పోర్టులు, విద్యుత్, సకలం అదానీకి సమర్పించారు.

తెలంగాణ సమాజం

# లగచర్ల రైతులకి అండగా నిలిచిన ఎంపీ డీకె. అరుణకు కృతజ్ఞతలు

## తెలిపిన మండల బీజేపీ నాయకులు రఘు రామ్ గౌడ్

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**



లగచర్ల ఘటనలో ఫలించిన ఎంపీ డీకే .అరుణ అలుపెరగని పోరాటంతో సంకెళ్ళ విముక్తి పొందిన రైతులు. 38రోజుల తర్వాత లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు. 24 మంది రైతులకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు,రైతులకు బెయిల్ మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ డీకె అరుణ. రేవంత్ సర్కార్ కు ఈతీర్పు చెంపపెట్టు లాంటిది.రైతులకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ తీర్పుతో న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం పెరిగింది.ఇది మా ఎంపీ డీకే అరుణ పోరాట ఫలితమే అంటున్న లగచర్ల వాసులు, బీజేపీ శ్రేణులు, రైతులకు మద్దతుగా ఫార్మాసిటీకి వ్యతిరేకంగా అడ్డంకులు, అరెస్టులు దాటుకుని ఎంపీ డీకె. అరుణ పోరాడిన సందర్భాన్ని గుర్తుచేస్తున్న బీజేపీ నాయకులు

# పి ఎం విశ్వకర్మ పథకం లబ్ది దారులకు లోన్ వెంటనే ఇవ్వాలి.....

## మండల్ నాయకులు రఘురామ్ గౌడ్ !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**

హన్వాడ మండలం టంకర గ్రామంలో ఇండియన్ బ్యాంక్ యొక్క మేనేజర్ సంపత్ కుమార్ గారిని కలిసిన హన్వాడ మండల బిజెపి నాయకులు రఘురాం గౌడ్ గారు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు బడుగు బలహీన వర్గాల కొరకై తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఒకటైన పీఎం విశ్వకర్మ పథకంలో లబ్ధిదారులు ఎవరైతే ట్రైనింగ్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందినటువంటి లబ్ధిదారులకు వెంటనే 1ల2 లక్షల రూపాయల లోన్ , మరియు ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకాలను అర్హులైన అందరికి మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది.అందుకు బ్యాంక్ మేనజర్ గారు సానుకూలంగా స్పందించి అందుకు అంగీకారం తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన బ్యాంక్ మేనేజర్ గారికి రఘురామ్ గౌడ్ గారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు హన్మంతు, రాజు, శేఖర్, నర్సిములు, కృష్ణయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ లోని సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె 10వ రోజుకు చేరింది.

**తెలంగాణ సమాజం ప్రతినిధి**



ఈరోజు హనుమకొండ లోని ఏకశిలా పార్క్ దగ్గర ల సమ్మె శిబిరంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లాఅధ్యక్షులు దోనికేల శ్రీధర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈరోజు తో 10 రోజులుగా ఎం ఇ ఓ %డ%డి ఇ ఓ కార్యాలయ ము మూతపడ్డాయి, విద్యాశాఖ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్థంభించినది మరియు కేజీబీవీ , యూ ర్ స్ , భవిత పాఠశాలలో బోధన బంద్ ఐనది , పాఠశాల విద్యావ్యవస్థ అడ్మినిస్ట్రేషన్ ఉడిస్ , ఆపరా , ఎం డి ఎం ఆన్లైన్ పనులు కుంటుపడుతున్నది. ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం 13-09-2023 న హన్మకొండలోని ఏకశిల పార్క్ దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, తక్షణమే పే స్కేల్ అమలు చెయ్యాలని, రీ ఎంగేజ్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ నియామకలలో వెయిటేజ్ కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి సంఘ నాయకులను పిలిచి సమస్యలు పరిష్కారం చేయ్యాలని, తక్షణమే పే స్కెల్ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటన చేయ్యాలి. లేనిచో మా సమస్యలు తీర్చే వరకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కొనసాగుతది అని అన్నారు.త్వరగా ప్రభుత్వం స్పందించి వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులని రెగ్యులర్ చేయాలి డిమాండ్ చేశారు.సమగ్రశిక్షా అభియాన్ జిల్లా ప్రెసిడెంట్ దోనికేల శ్రీధర్ గౌడ్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు షఫీ, యూనియన్ నాయకులు రాజు,కుమార్,జ్యోతి,రమాదేవి రమేష్,అనందం, స్వాతి ,మనోజ, యాదగిరి, రాజు, సంపత్, స్వామి, బాలు,రమేష్,సుజాత,పల్లవి,తేజస్విని, స్వప్న,,చారి వెంకన్న,రాజేష్,శ్రీనివాస్ రాము,సాగారిక,ఇందిర, నర్సింహారాములు,శిల్ప,అశోక్,సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో బోధనకు దరఖాస్తులు ఆహ్వానం.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి. 19**

ములుగు జిల్లా .వాజేడు మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్నటువంటి పిజిసిఆర్టి సివిక్స్ , పిజిసిఆర్టి ఇంగ్లీష్, పిజిసిఆర్టి నర్సింగ్ 2 పోస్టులకు ఈ విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు స్థానికులు అయి ఉండి అర్హత గల మహిళ అభ్యర్థులు వారి యొక్క ధ్రువీకరణ పత్రాలతో తేదీ 20-12-2024 నుండి21-12-2024 రోజున కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం వాజేడు యందు స్పెషల్ ఆఫీసర్ గారికి వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించవలసినదిగా ఆహ్వానించడం అయినది.పూర్తి వివరాలకు కేజీబీవీ వాజేడు స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సుజాత 9010117750 నంబర్ ను సంప్రదించగలరు.

# ప్రపంచ మేధావి సంస్కర్త ఆర్థికవేత్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.





## ప్రజాస్వామ్య పరిపాలన కు దేశ ప్రజల రక్షణార్థం ప్రపంచ లోని దృఢమైన రాజ్యాంగ నిర్మాత.సకల జనులకు మార్గదరర్శి అంబేద్కర్.అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి.దేశ ప్రజలకు బే షరత్ గా క్షమాపణ చెప్పాలి.అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది- మాదిగ సంఘాల మహాకూటమి జిల్లా ఇన్చార్జిలు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్, మండల అధ్యక్షులు కొమ్ము రాజేష్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 19.**

ఈ దేశ ప్రజల ప్రజాస్వామ్య రక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించి సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి స్ఫూర్తి ఆరాధ్యుడని మాదిగ సంఘాల మహాకూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్,పోకల రవికుమార్ అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి పై సుమారు నాలుగు గంటల పాటు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాదిగ సంఘాల మహాకూటమి జిల్లా ఇన్చార్జులు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్,మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే అమిత్ షా రాజీనామా చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మండల అధ్యక్షులు కొమ్ము రాజేష్ మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల మహాకూటమి ప్రముఖులు గౌరవ అధ్యక్షులు యా%శీ%పా%శీ%గు ప్రసాద్, యాంపొంగు శ్రీధర్, కొమ్ము రమేష్, గద్దల శ్రీను, గద్దల భూరాజు, పోలేపల్లి లక్ష్మయ్య, పోలేపల్లి భాస్కర్, పోలేపల్లి రాజశేఖర్,అక్కినపల్లి సైదులు, మంద వెంకటేశ్వర్లు, సందాల లక్ష్మణ్, పరంగి నాగ మహేష్, కలిమెళ్ళ కిషోర్, సందాల వెంకటేశ్వర్లు, కొమ్ము గౌతమ్,ఎరుకల సంఘం నాయకులు భూజ యోను తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్.

## జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 19.**




సమగ్ర ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె కార్యక్రమం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి సమగ్ర ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కంభం పాటి శంకర్ తెలిపారు. గురువారంభారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దామరచర్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఎంఈఓ ఆఫీసులలో డీఈఓ ఆఫీస్ లో విద్యా వ్యవస్థ సంబంధించిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సమగ్ర ఉద్యోగుల సమస్యలన్నిటిని పరిష్కరించాలని తామ అధికారంలోకి వస్తే సమగ్ర ఉద్యోగస్తుల సమస్యలను చిటికెలో పరిష్కారం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చేసరికి ముఖ్యమంత్రి మర్చిపోయినా రా అని ప్రశ్నించారు. సమగ్ర ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ కోసమే పోరాటం చేస్తున్నారు తప్ప కాంగ్రెస్ కేబినెట్ లో మంత్రి పదవి కావాలనో సిఎం సీట్ కావాలనో సమ్మె చేయడం లేదన్న సంగతి మరచి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఆపివేసి డ్రాపవుట్ అయిన విద్యార్థినీలు చదువుకోవాలని ఎంతో ఆశతో వచ్చిన పేద మధ్యతరగతి విద్యార్థినీల చదువులపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు చల్లుతున్నారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సమగ్ర ఉద్యోగుల సమ్మెతో గత పది రోజులుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు జరగకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో డిసెంబర్ నెలలో అన్ని సబ్జెక్టుల పూర్తి కావాల్సి ఉన్న సమగ్ర ఉద్యోగ సమ్మెతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో 100% ఫలితాలు సాధించాలంటే సమగ్ర ఉద్యోగస్తులందరి సమస్యలు పరిష్కరించి వారి సమ్మె విరమింప చేసి ప్రభుత్వం వారితో చర్చలు జరిపి తగిన న్యాయం చేయాలని కోరారు. పంతాలకు పట్టింపులకు పోయి ప్రభుత్వం సమ్మె పై కక్షసాధింపు చర్యలకు పాల్పడితే విద్యార్థుల పక్షాన బలమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా దామచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న అజయ్ విష్ణు రాహుల్ నాగరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఎస్సి, సెల్ ఆధ్వర్యంలో అమిషా దిష్టి బొమ్మ దహనం !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**



పార్లమెంట్ సాక్షిగా నిన్న కేంద్ర మంత్రి అమిత్ షా గారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమాన పరచడం జరిగింది జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమీషా గారి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారుగల సాయిబాబా మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన అమిత్ షా గారు వెంటనే రాజీనామా చేయాలి. అదేవిధంగా మద్దతుగా నిలిచిన రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గారు మరియు స్వయంగా ఈ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ గారు ట్విస్టర్లో అమిత్ షా గారికి మద్దతుగా టెస్ట్ చేయడం జరిగింది. భావితరాలకు భారత రాజ్యాంగ నిర్మాత అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా అమిత్ షా గారు మాట్లాడడం సరికాదు ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి విచ్చేసిన వేసవికాలి విడుదల రాష్ట్రపతి గారైన ద్రౌపతి ముర్మా గారికి విన్నవించేది ఏమిటంటే వెనువెంటనే ఈ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ గారిని మరియు కేంద్ర మంత్రులు అందరినీ డిజాల్ చేస్తూ ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం మరియు కేంద్ర మంత్రులైన మరియు నరేంద్ర మోడీ గారు పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్ ఎదురుగా అంబేద్కర్ గారికి ఈ దేశ ప్రజలందరికీ క్షమాపణ బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి హటావ్ దేశ్ కు బచావో అన్న నినాదంతో గ్రామ గ్రామాన చైతన్యం తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. మా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ నుంచి డిమాండ్ ఏమిటంటే కేంద్ర మంత్రులు అందరూ రాజీనామా చేయాలి పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్ ఎదుట బహిరంగంగా క్షమాపణ చెప్పాలి డిమాండ్తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఫహీం గారు , మహబూబ్నగర్ అసెంబ్లీ ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్ గారు మైనార్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ ఫక్రు గారు మహబూబ్నగర్ మండల్ ఎస్సీ సెల్ నాయకులు నాగయ్య గారు ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాజు నాయక్ గారు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ గారు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ తాహెర్ గారు మూవీస్ గారు అప్సర్ గారు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రహీం గారు మరియు ఇమ్రాన్ గారు ఎన్నారై అక్బర్ గారు జహీర్ గారు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష ప్రపంచానికి స్ఫూర్తి మార్గదర్శి అంబేద్కర్.

## అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి.

**అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.పాలడుగు నాగార్జున కేవీపీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**

**నల్లగొండ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 19.**



ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలి. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు.అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లు గా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు.తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా బొల్లు రవీందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపక లక్ష్మీనారాయణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మనుపటి బిక్షం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ వ్యాకస జిల్లా నాయకులు మన్నెం బిక్షం నాయకులు పరిపూర్ణ చారీ అద్దంకి రవీందర్ జిల్లా అంజయ్య అవుటా రవీందర్ శంకర్ శివ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హెల్వేర్ హాస్టల్ విద్యార్థిని సముద్రాల లక్ష్మి భవాని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు

## జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారిని బి కళావతి బాయ్ ప్రకటనవిడుదల చేశారు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 19**

జిల్లా లో గల ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ హాస్టల్, దానవాయిగూడెం, శారదా ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర, రఘునాదపాలెం మండలం నందు గల హాస్టల్ నందు సముద్రలా లక్ష్మి భవాని కీర్తి (15) సంవత్సరాల విద్యార్థినికి ఎలుక కొరికిన సంఘటన పై మంచుకొండ వైద్యధికారి పంపిన డిటైల్డ్ రిపోర్ట్ ప్రకారం 29/2/2024 న హాస్టల్ నందు ఎలుక కొరకటం వలన మంచుకొండ వైద్యులు (3) డోసులు యాంటి రేబిస్ వాక్సిన్ ( ఏ ఆర్ వి టి )ఇంజక్షన్ ఇవ్వటం జరిగింది. తదనంతరం ఆమె తల్లి తండ్రులు 1/4/2024 న స్థానిక భవాని హెూమియో ఆసుపత్రి నుండి హెూమియో మందులు ఇప్పించారని, అదే సమయంలో ఆమెకు జుట్టు ఊడి పోవటం గమనించి స్థానిక విజయా స్కిన్ మరియు లేజర్ క్లినిక్ నందు తగిన చికిత్సలు తీసుకొన్నారని, హాస్టల్ లో సరిగ్గా ఉండకుండా ఇంటి దగ్గర ఉండి చికిత్సలు తీసుకొంటుండగా తేది 11/12/2024 న తన ఎడమ కాలు నొప్పితో మమత ఆసుపత్రి నందు చేరిందని, తేది 12/12/2024 న రొటీన్ పరీక్షలు చేయగా అన్ని నార్మల్ గా ఉన్నాయని, నెల రోజుల క్రింద ఫీవర్ రావటం దానికి మందులు వాడటం జరిగింది దానికి సంబందించిన వెన్నెముకలో నీటిని తీసి పరీక్ష చేయగా ( సి సి ఎఫ్ ) ప్రోటీన్ శాతం పెరిగినట్లు గుర్తించి తగిన చికిత్సలు అందిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి తెలిపారు.ఆమె విద్యార్థినిని స్వయంగా మమత ఆసుపత్రి కి వెళ్లి ఆరోగ్య సమస్య ను చేసిన పరీక్షలను చికిత్సలను పరిశీలించి, విద్యార్థిని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మాట్లాడి భరోసా కల్పించారు, తగిన చికిత్సలు అందించి విద్యార్థిని మంచి ఆరోగ్యంతో ఇంటికి పంపాలని వైద్యులుని కోరారు.విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యాంగా ఉందని



చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు.ఆమె వెంట పి ఓ ( సిహెచ్ ఐ ) డాక్టర్ చందునాయక్, మంచూకొండ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖమ్మం

# శ్రీనివాస్ యాదవ్ కు నాయకుల పరామర్శ

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 19**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్జల్ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జంగయ్య. ఇటీవల మృతి చెందారు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మరియు మిడ్జిల్ మండలం బొమ్మరాజు పల్లి గ్రామ వాసి చెరుకు మణికంఠ. తదితరులు వెల్జాల గ్రామంలోని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి చేరుకొని ఆయనను పరామర్శించి అనంతరం జంగయ్య సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోద శ్రీరామ్,యాదయ్య,చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారం మున్సిపాలిటీకి స్వచ్ఛత అవార్డు

## హర్షం వ్యక్తం చేసిన కమిషనర్ భాస్కర్ రెడ్డి

**తెలంగాణ సమాజం, కీసర:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడంలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన మున్సిపాలిటీ లకు అవార్డులు ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా నాగారం మున్సిపాలిటీకి చేంజ్ మేకర్స్ అవార్డు దక్కిందని కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ సర్వేక్షన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపాలిటీలకు (సి. ఎస్.ఈ) ఎం ఓ హెచ్ యూఏ సంయుక్తంగా ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సునీత నరేన్ డైరెక్టర్ చేతుల మీదగా చేంజ్ మేకర్ అవార్డును పర్యావరణ ఇంజనీర్ కే ప్రశాంత్ అందుకున్నాడు. నాగారం మున్సిపాలిటీకి చేంజ్ మేకర్ అవార్డు రావడం పట్ల కమిషనర్ భాస్కర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అధికారులు, శానిటేషన్ సిబ్బంది కృషి వల్ల లభించింది అన్నారు.



# పిడిఎస్ బియ్యం వ్యాపారి అరెస్ట్

**అడవిదేవులపల్లి డిసెంబర్ : 19 (తెలంగాణ సమాజం రిపోర్టర్ )**

త్రిపురారం మండలం సీత్య తండా కు చెందిన ధనావత్ జైపాల్ అనునతడు సుమారు 6 క్వింటల్ల ప్రజా పంపిణి బియ్యన్ని మాటూర్ గ్రామం నుండి తన యొక్క %యా -05-ఖఖీ%-3883 నెంబర్ గల ఆటోలో దాచేపల్లికి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఉల్సాయిపాలెం గ్రామశివారున అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ పట్టుబడి చేసి కేసు నమోదు చేయనైనది. ఇట్టి కేసులో సదరు నేరస్తుడిని గురువారం గౌరవ కోర్ట్ ముందు హాజరుపర్చి రిమాండ్ కు తరలించనైనది.



# ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్:

## శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్.

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 19**

ఖమ్మంస్థానిక పుట్ట కోట రోడ్ లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ నందు ఈవేళ విద్యార్థులతో జె.డి. లక్ష్మీనారాయణ గారు మాట్లాడారు. దీనికి పిల్లలతో వివిధ అంశాల గురించి ముచ్చటించి వాళ్ళకి తగిన సూచనలు ఇస్తూ భవిష్యత్తులో ఎలా ఎదగాలి, ఏ విధంగా మనం సమాజానికి ఉపయోగపడాలి. వివేకానంద, మరియు అబ్దుల్ కలాం జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. సి.వి. రామన్, న్యూటన్ వలె ఆలోచించాలి అని వివరించారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు గా తయారుకవలన్నారు. స్కూల్ లో ఉన్న అడ్వాన్స్ కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్, అడ్వాన్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలాజికల్ ల్యాబ్స్, ప్రైమరీ పిల్లల కోసం ఏర్పాటుచేసిన యాక్టివిటీ బేస్డ్ ల్యాబ్స్ సందర్శించి మిక్కిలి కొనియాడారు.ఖమ్మం లో ఈవిధమైన ఇన్ఫ్రా తో, పిల్లలలో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించే కరికులంను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పిల్లలు అడిగిన ప్రశ్నలకు చాలా ఓపికతో సమాధాలు ఇచ్చారు. పిల్లలు ఆయనకు మొక్కలను బహుమతి గా ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీ విద్య మరియు పాఠశాలల డీ.జీ.ఎం శ్రీ చైతన్ మదూర్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు





# నేడు ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలి

**ఖమ్మంతెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 19**

ఖమ్మం కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం అందజేయనున్నారు.నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ ఆఫీస్ లో ఉదయం10:30 గంటలకు లబ్దిదారులకు పంపిణీ ఉంటుంది ఆధార్ కార్డులు వెంట తీసుకొనిసకాలంలోహాజరుకావాలని.గురువారంక్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ ప్రకటనలో తెలియజేశారు



# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షకు ఎంపికైన

## జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గూడూరు విద్యార్థులు

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) డిసెంబర్ 19**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో 18/12/2024 రోజున తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం మహబూబాబాద్ జిల్లా శాఖ తరపున నిర్వహించిన ఎస్ఎస్సి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గూడూర్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి డి .దేవేందర్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంపొంది రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనాడు. ఈ విద్యార్థికి పోటీ పరీక్ష సన్నద్ధం చేయుటకై గైడ్ టీచరుగా ఈదుల సునీత స్కూల్ అసిస్టెంట్ బయాలజీ వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సదాశివ గెలుపొందిన విద్యార్థిని అభినందిస్తూ సన్మాన పత్రము , మెమొంటో మరియు వెయ్యి రూపాయల నగదు బహుకరించారు. విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ఇలాంటి పోటీ పరీక్షలు దోహదపడతాయని తెలిపినారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హరి శంకర్, శరత్ బాబు, శ్రీధర్, గుంటి శ్రీనివాస్ ,అనిల్ కుమార్ ,యాక లక్ష్మి ,టి సంధ్యారాణి ,ఈ .సంధ్యారాణి ,ప్రమీల మేడములు మరియు 150 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతోనే లగచర్ల రైతులకు బెయిల్

## -ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్19**



ఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాట ఫలితంతోనే ఈరోజు లగచర్ల రైతులకు బెయిల్ వ ం ం జూ ం ం అయ్యిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భూసేకరణలో బ ా ం ం ా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులో అరెస్టయి, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల పోరాటంతో దాదాపుగా 40 రోజుల తర్వాత రైతులకు బెయిల్ మంజూరైనందుకు దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. అమాయకపు గిరిజనులను చూసుకుని దౌర్జన్యంగా వాళ్ల భూములు లాక్కొని అల్లుడికి కట్టబెడదామని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు. ఓ పక్క రైతులను జైల్లో వేసుకుంటూ మరోపక్క రైతు పండగ చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన జోష్యం చెప్పారు.

# అంబేద్కర్ కళాభవన్ విలేకరుల సమావేశం !!!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో అమీషా అంబేద్కర్ గారిని అవమానపరిచినందుకు పూలే అంబేద్కర్ జాతర ఖండిస్తుందిఅమీషాను కేంద్ర హోం శాఖ మంత్రి పదవి నుండి బర్తరాఫ్ చేయాలని అంబేద్కర్ ను అవమానపరిచినందుకు అమీషాపై రాజా ద్రోహం కేసును పెట్టి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం అణగారిన వర్గాల భగవంతునితో సమానమైన అంబేద్కర్ గారిని అవమానపరచడం దేశద్రోహం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు బాధ్యత వహించి రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే బిజెపి పార్టీ సభ్యత్వం నుండి మంత్రి పదవి నుండి భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పూలే అంబేద్కర్ జాతర అడ్వైజర్ ఎనుముల వెంకటస్వామి, పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు జి,నరసింహులు, అల్లిపురం రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష






**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో , డిసెంబర్- 19**

ఖమ్మంపరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులుసరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్.గా మార్చినప్పుడే ప్రజల్లో మీ పై నమ్మకం పోయింది

## మీరు చెప్పే మాటలకు మోసపోయే పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు లేరు ఆటో కార్మికులపై మాజీ మంత్రి కేటీఆర్ కపట ప్రేమచూపిస్తున్నారని జిల్లాకాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 19**

ఖమ్మం.రాష్ట్రంలోని ఆటో కార్మికులపై మాజీ మంత్రి కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఆటో కార్మికుల పై చిత్తశుద్ధి ఉంటే గత పదేళ్లలో కేటీఆర్ వారికోసం ఏంచేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఆటో కార్మికులకు ఏటా12వేల రూపాయలు ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని, టిఆర్ఎస్ కి వేలకోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ తో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాకి అప్పచెపితే తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరములు ఏలి ఏడు లక్షలవే ల కొట్ల



రూపాయలను అప్పు చేసి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మిగిల్చిన మీరు ఈరోజు బి ఆర్ఎస్ అని పార్టీ పేరుమార్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఏలలేక బి ఆర్ ఎస్ పార్టీ పెట్టి భారతదేశాన్ని అప్పులపాలు చేసేందుకు ప్రయత్నించిన మిమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఇంకా మీలో మార్పు రావడం లేదు మీ కల్లబొల్లి మాటలు వినేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని తెలుసుకోవాల్సిన అవసరం మీకు ఎంతైనా ఉందని మీరు చూపించే కపట ప్రేమను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పరక పల్లి శ్రీనివాస్ తెలియజేసా రు కపట ప్రేమను విధ్వంసం వల్ల ఈ ఏడాదికొంత ఆలస్యమైనప్పటికినిత్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఆటో కార్మికులకు అండగా నిలుస్తారని తెలిపారు. ఆటో కార్మికులు బిఆర్ఎస్ మాటలు నమ్మవద్దని సీఎంకి అండగానిలవాలని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చార్టబుల్ ట్రస్ట్.ఆధ్వర్యంలో

## డిజిటల్.తరగతుల నిర్వహణకు అందించిన సహాకారం





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 19**

ఖమ్మంతెలంగాణ మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు 1 లో డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వంలి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటిశ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది. ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. “ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు,అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. “ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది,” అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ గారు,1 వ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, అనంత రాములు ,కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.

telanganasamajam.com
తెలంగాణ సమాజం
తెలుగు దినపత్రిక

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు జిల్లా స్పెసెల్ ఆధ్వర్యంలో

## కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి

## ఆదేశాల మేరకు ఏ ఐసీసీ విభాగం, టీపీసీసీ మరియు టీపీసీసీ ఎస్సీ విభాగం పిలుపు మేరకు





**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 19**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా దిష్టిబొమ్మ తో ప్రదర్శనగా వెళ్లి పాత బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుబొడ్డు బొందయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానువెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హోం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డా,,బి.ఆర్.అంబేద్కర్ అంటే గౌరవం లేదు విలువలేదు రాజ్యసభలో అంబేద్కర్ను చిన్నచూపు చూడడం సిగ్గుచేటు రాజ్యాంగంపై ప్రమాణం చేసే కేంద్ర మంత్రిగా ఈనాడు మీరు చలామణి అవుతున్నారు అది మరిచి ఒక దళిత వర్గానికి చెందిన మేధావిని అవమానకరంగా రాజ్యసభలో మాట్లాడటం అనేది తగదని వెంటనే భారత ప్రజలకు క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని మా ప్రధాన డిమాండ్ గా మేము కోరుతున్నాం.రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమాన పరుస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారంటే మీ పార్టీకి మీకు మీ మంత్రి వర్గానికి దళితులు అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుంది కానీ ఈనాడు అంబేద్కర్ అంటే ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదు యావత్ భారత దేశ ప్రజల ఆకాంక్ష ఆరాధ్య దైవం అని మీరు గుర్తు చేసుకోవాలి.ఈనాడు భారతదేశంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని దేవుడు లాగా అందరూ ఆరాధిస్తారు, మన భారతదేశ సంస్కృతి ఆంధ్రప్రదేశ్లో గోదావరిపై ధవళేశ్వరంఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ గారిలి విగ్రహాన్ని నిర్మించి ఇప్పటికి అతనిని దేవుడులాగా ఆరాధిస్తున్నారు. ఇది మన భారతదేశ సంస్కృతి అది మీరు మరిచి మోడీ జపం చేస్తూ పరిపాలనను పక్కకు పెట్టి కాలయాపన చేస్తున్నారు...ఇండియా కూటమి సభ్యులు సభలో అంబేద్కర్ గారి గురించి మాట్లాడితే అది తప్పుగా భావించి ప్రతిపక్షాలను నీరుగార్చే విధంగా అవమానపరచటం సభను తప్పుదోవ పట్టించడం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజలను అవమానిస్తున్నారు....11ఏళ్ల మీ పరిపాలనలో దేశానికి ఏ ఒక్క మంచి పని చేయకపోగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రాజ్యాంగాన్ని రూపుమాపటం కోసం మీరు పడుతున్న తపన దాన్ని ఖండిస్తున్న ప్రతిపక్ష నాయకులపై మీ అక్కసు బయటపడుతుంది సభ సజావుగా జరిగితే మీరు తీసుకొచ్చే తప్పుడు బిల్లులన్నీ పాస్ చేసుకోవడం కోసం సభను తప్పుదోవ పట్టించే విధంగా దేవుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజ్యసభల అవమానపరచడం ఇది దేశానికే చీకటి రోజుగా భావిస్తున్నాను....ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, జిల్లా ఐ ఎన్ టి యు సి ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా రాకేష్,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్,చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్,యాసబోయిన శ్రీశైలం,బెజ్జం గంగాధర్, జాని, తోళ్ళ రాకేష్,తాళ్ళ వేంకటేశ్వర్లు, కొండా శ్రీను,రాయబారపు కవిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)డిసెంబర్ 19**

మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండలం కేంద్రంలో వివిధ గ్రామాల కు క్షత్రగాత్రుల కుటుంబాలకు గ్రామాలు కు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు తీగల వేణి మరియు కోబల్ తండా గ్రామానికి చేందిన క్షత్రగాత్రులు ధారావత్ బిక్ష కు 16000 వెయ్యిలు రూపాయలు జాటోతు వాగ్య కు 47000 వేల రూపాయలు బానోత్ ఆజా 10500 రూపాయలు దారావత్ హుస్సేన్ 43000 వేల రూపాయలు కోబల్ తండా గ్రామానికి చేందిన బాదావత్ వీర్య 10 500 రూపాయలు బానోతు మహేష్ 17,500 రూపాయలు కుటుంబాలకు మహబూబాబాద్ ఎం పి పొరిక బలరాం నాయక్ సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరు అవ్వగా అట్టి చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అద్వర్యంలో అందచేయడము జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ కోపుల్ తండా మాజీ ఎంపిటిసి బోడ భాస్కర్ మాజీ ఉపసర్పంచ్ గునుగుల దామోదర్ రెడ్డి బాదావత్ వీరన్న బానోతు వెంకన్న మాజీ వార్డు సభ్యులు హెచ్ శివ మాజీ సిటీ యూత్ అధ్యక్షులు మండల మల్లేష్ మహమ్మద్ రహీం దోమ సతీష్ వాంకుడోత్ చందు నూనావత్ శ్రీకాంత్ వీరన్న బట్టు సురేందర్ మూడు మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దగ్ధమైన కంది పంటను పరిశీలించిన అధికారులు.

**దోమ డిసెంబర్ 20 తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని ఊటుపల్లిలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన కంది పంటను దోమ మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు గిర్దావరి సుదర్శన్ గురువారం సందర్శించారు. ఈ ఘటనకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. నివేదిక రిపోర్టును ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రవణ్, గ్రామ మాజీ సర్పంచి నర్సింహులు, గ్రామస్తులు ఉన్నారు.



# ఫతేపూర్ మైసమ్మ ఆలయాభివృద్ధికి చేయూతనివ్వండి

## అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన......ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**

జడ్చర్ల, నియోజకవర్గంలో వేలాదిమంది భక్తులు కొలిచే ప్రసిద్ధి చెందిన ఫతేపూర్ మైసమ్మ ఆలయాభివృద్ధికి అటవీ భూమి సమస్య ఆటంకంగా మారిందని, ఆ సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అటవీశాఖ గిరిజనుల మధ్య భూ వివాదాలకు సంబంధించిన అంశంపై చర్చ జరిగిన తరుణంలో అనిరుధ్ రెడ్డి ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమి సమస్యను లేవనెత్తారు. నవాబుపేట మండల పరిధిలో ఉన్న ఫతేపూర్ మైసమ్మ ఆలయం అప్పన్నపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోతోందని వాపోయారు. నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకొనే ఈ ఆలయం అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అటవీ భూమిని ఆలయానికి ఇచ్చే విషయంగా డీఎఫ్ఓ ప్రతిపాదనలు కూడా పంపారని, ఇక్కడున్న అటవీ భూమికి బదులుగా మరో ప్రాంతంలో 5 ఎకరాల భూమిని అటవీశాఖకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని అనిరుధ్ రెడ్డి తెలిపారు.మరో ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించే 5 ఎకరాల భూమిని తీసుకొని ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఉన్న అటవీభూమిని ఆలయానికి ఇస్తే మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. అటవీ భూమి సమస్యను పరిష్కరించి ఆలయాభివృద్ధికి చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బదులిస్తూ, అటవీ భూ వివాదాలు అనేక ప్రాంతాల్లో ఉన్న మాట వాస్తవమేనని, ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# ప్రభుత్వ కళాశాలలో కాంతి రేఖలు

**మిర్యాలగూడ 19డిసెంబర్( తెలంగాణ సమాజం)**

మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973 -75 ఎంపీసీ మరియు బైపిసి గ్రూపుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం గత నెల 24 -11- 2024న కళాశాలలో జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన గదులలో కరెంటు సౌకర్యం లేదు అని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేయడంతో, పది గదులలో తాత్కాలిక వైరింగ్ ద్వారా 20 ట్యూబ్లైట్లు ,20 ఫ్యాన్లు అమర్చి కళాశాల గదులలో కాంతి రేఖలు పూయించారు. ప్రిన్సిపల్ రేపల శ్రీను సార్ మాట్లాడుతూ దాదాపు 75 వేల రూపాయలు ఖర్చు చేసి కళాశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదములు తెలుపుతూ ఇంకా పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

## తీరంవైపు దూసుకుని వస్తున్న తుఫాన్

## తమిళనాడు, కోస్తాలకు భారీ వర్షసూచన

**విశాఖపట్టణం,డిసెంబర్19 (తెలంగాణ సమాజం) :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.ఉాతావరణ మార్పుల ప్రభావం రాష్ట్రంలో తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. వాతావరణ పరిస్థితుల మేరకు నవంబరు, డిసెంబరులో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటతాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు త్ వి ు ళ్ నా డ్ ు లో , తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు మన రాష్ట్రంలో దాటుతున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరున అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఐరోపాకు చెందిన మోడల్ సూచిస్తోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని.. ముఖ్యంగా కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది.. నైరుతి బంగాళాఖాతం దాన్ని అనుకోని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని.. రానున్న 24 గంటల్లో వాయువ్య దిశగా పయనిస్తోందని.. దీని ప్రభావంతో నెల్లూరు నుంచి విజయనగరం జిల్లా వరకు కోస్తా అంతటా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.. ఈ సమయంలో తీరం వెంబడి 35- 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.. ఇక, కళింగపట్నం నుంచి మచిలీపట్నం వరకు అన్ని పోర్టులకు 3వ నంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది.. ఈ సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.. మరో 48 గంటలపాటు ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.



# మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన

**తెలంగాణ సమాజం నెల్లికుదురు**

నెల్లికుదురు గ్రామానికి చెందిన పులి సాంబయ్య మిర్చి పంట చేను క్షేత్ర ప్రదర్శన నిర్వహించిన టాటా టాటా ప్రోడక్ట్ ధాన్య సీడ్స్ వారు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామాల రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంటను గురించి పంట యొక్క గుణ గుణాల గురించి కంపెనీ ఆర్ఎం ప్రొడక్ట్ డెవలప్మెంట్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పంట యొక్క గుణాలు గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు ఈ రైతు సాంబయ్యను శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ కంపెనీ ప్రతినిధులు మధుసూదన్ వీరస్వామి మరియు నెల్లికుదురు పిన్య తండా జామల తండా రామన్నగూడెం రైతు సోదరులు పాల్గొన్నారు



తెలంగాణ సమాజం

# బిజినెస్ మాన్ లకు డబ్బులు వే ఆఫ్ చేసేకంటే మన తెలంగాణ ప్రజలకు కొన్ని ముఖ్య సదుపాయాలు ఫ్రీ ఇస్తే ఏంటి ప్రాబ్లం

**హైదరాబాద్ ( తెలంగాణ సమాజం ప్రతినిధి) డిసెంబర్ 20**



బిజినెస్ మాన్ లకు లక్షల కోట్లు వే ఆఫ్ చేసేకంటే మన తెలంగాణ ప్రజలకు కానీ వాళ్ల వాళ్ల రాజ్య ప్రజలకు ఫ్రీగా కొన్ని ముఖ్య సదుపాయాలు ఇస్తే ఏంటి ప్రాబ్లం అని అనుకుంటున్నారు ప్రజలు కరెంటు ఫ్రీ వాటర్ ఫ్రీ రైతులకు కరెంట్ ఫ్రీ బస్సులో లేడీ కానిస్టేబుల్ ని పెట్టి స్త్రీలకు పిల్లలకు ఫ్రీ బస్సు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విధంగా ఇంగ్లీష్ మీడియం లో ఫ్రీ బస్తీ హాస్పిటల్స్ ఫ్రీ రేషన్ ఫ్రీ వృద్ధులకు పెన్షన్ అడ్వకేట్స్ ప్రొడక్షన్ యాక్ట్ డాక్టర్స్ ప్రొడక్షన్ యాక్ట్ అమలు చేయడము వెంటనే తీర్థయాత్రలు కూడా ఫ్రీ హిందువులకు ఇకనుంచి మందిరాల్లో ఫ్రీ టికెట్టు మన తెలంగాణ వాళ్లకే జాబుల్లో గాని జాబు నోటిఫికేషన్ కానీ మొదటి ప్రాధాన్యత తర్వాతనే నాన్ లోకల్ వాళ్లక 70% రిజర్వేషన్ బేసింగ్ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ 50% సీట్స్ ఇన్ అసెంబ్లీ స్త్రీలకు పి ఆర్ సి అండ్ కొత్త జాబ్ నోటిఫికేషన్లు ఆరు నెలలకు ఓసారి యధావిధిగా షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి షీ టీం వాళ్లు గట్టిగా పని చేస్తారు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యోగులకు కొత్త పిఆర్సి లు అమలవుతాయి వెంటనే ప్రతి ఒక్క ప్రైవేట్ హాస్పిటల్లో వాళ్ళ రేట్ కాడిని ప్రవేశపెట్టాలి అది చేంజ్ అయినచో పబ్లిక్ నోటిఫికేషన్ లో పెట్టి వాళ్ళ హాస్పిటల్ కి అతికించాలి ప్రైవేట్ విద్య సంస్థలకు ఫీజు లిమిటేషన్ అనేది ఉంటుంది తెలంగాణ ప్రజలకు తీర్థయాత్రలకు సబ్సిడీలు ఇస్తారు ఇది సామాన్యుడి ప్రభుత్వం వస్తే ఎందుకంటే మన తెలంగాణ 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఇట్లు మీ రమేష్ బహుజన సుప్రీంకోర్టు అడ్వకేట్ జైహింద్ జై తెలంగాణ

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 57వ వర్ధంతి

**హైదరాబాద్ ( తెలంగాణ సమాజం ప్రతినిధి) డిసెంబర్ 20**

కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 57వ వర్ధంతి సందర్భంగా జూబ్లీ బస్ స్టాప్ దగ్గర కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు పిట్ల నాగేష్ ముదిరాజ్ అధ్యదంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బండ ప్రకాష్ ముదిరాజ్ ఎమ్మెల్సీ మరియు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ మందుల వరలక్ష్మి హనుమంతరావు సత్యం ముదిరాజ్ భూపతి ముదిరాజ్ గంగాధర్ ముదిరాజ్ శివయ్య ముదిరాజ్ అనేకమంది ఈ కార్యక్రమం విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది ధన్యవాదాలు



# కేటీఆర్ పై అక్రమకేసు రేవంత్ పిరికిపంద చర్య

## బీఆర్ఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య

**తెలంగాణ సమాజం నెక్కొండ**



నెక్కొండ మండలం : తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ పటంలో నిలిపేలా హైదరాబాద్ లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేసు నిధుల విషయంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు అక్రమ కేసు బనాయించడం సీఎం రేవంత్ పిరికిపంద చర్య అని నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అభివర్ణించారు. కేటీఆర్ పై, బీఆర్ఎస్ శ్రేణులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వెనక్కితగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 6 గ్యారంటీలు అమలుచేయలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలనను బీఆర్ఎస్ శ్రేణులు ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నారని..అందుకే రేవంత్ సర్కార్ అక్రమకేసులు పెడుతోందన్నారు. అక్రమకేసులను ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# హైదరాబాద్ అసెంబ్లీ గురుకులాల్లో చదివే పిల్లలు ఎవరైనా మన పిల్లలే... - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి !!

**670 కోట్లతో 14, 737 పాఠశాలలో అత్యవసర నిర్వహణ పనులు చేసుకున్నాం 21 వేల మంది భాషా పండితులు, పిఇటి టీచర్లకు పదోన్నతులు భారీగా డైట్ చార్జీలు పెంచి బలవర్థకమైన ఆహారం అందిస్తున్నాం చాలా సంవత్సరాల తర్వాత అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన వారంలోనే విద్యార్థులకు యూనిఫామ్ లను, టెక్ట్స్ బుక్స్ అందించాం సామాన్యుల పక్షాన మా ముఖ్యమంత్రి నిలబడ్డారు. ఎమ్మెల్యే అయినందుకు సార్థకత లభించినట్లయింది.**

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**



గురుకులాల్లో చదివే పిల్లలు ఎవరైనా మన పిల్లలే కాబట్టి వాళ్ల భవిష్యత్తు కోసం వాళ్ళ భద్రత కోసం వాళ్ళ విద్య మెరుగు పరచడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పేర్కొన్నారు. ఈ రోజు అసెంబ్లీ లో జరిగిన గురుకులాల విద్య పైన జరిగిన చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహత్తరమైన పనులు హఠాత్తుగా జరగవు కానీ చిన్న చిన్న పనులు సమాహారం తోటి సాధించబడతాయి అని ఆయన అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్నారు కాబట్టి అక్కడ ఉండే చిన్న చిన్న సమస్యలు అర్థం చేసుకొన్నారు కాబట్టి ఈ ఒక్క సంవత్సరంలో గత పది సంవత్సరాలలో వాళ్ళు చేయని పనులన్నీటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు ఏర్పాటు చేసి, మహిళలను ఇంచార్జీ లుగా పెట్టి , 14,737 పాఠశాలలో అత్యవసర నిర్వహణ పనులు చేసుకుని, తాగునీటి సౌకర్యాలు, తరగతి గదుల విద్యుతీకరణ, తరగతి గదుల చిన్న చిన్న మరమత్తులు చేసుకోవడం తో పాటు బాలికల కు మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. 22 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టుకున్నారు చాలా గొప్పగా చేస్తామని చెప్పారు, మరి చిన్న చిన్న పనులు ఎందుకు చేయలేదు అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ వాళ్ళు సామాన్యుల పక్షాన ఏరోజు కూడా లేరని, వీళ్ళు బలవంతుల పక్షాననే ఉన్నారని ఆయన ఆరోపించారు. మొన్న సంధ్య థియేటర్లో జరిగిన ఒక సంఘటన విషయంలో మా ముఖ్యమంత్రి గారు సామాన్యుల పక్షాన నిలబడ్డారని, ధనవంతుల పక్కన నిలబడలేదని, ఆ సామాన్యుల పక్కన నిలబడడానికే ప్రజలు తీర్పు ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతులు ఆశించారని, ఈ చిన్న విషయం వారికి అర్థం కాలేదని, కానీ మా ముఖ్యమంత్రి గారికి అర్థం అయింది కాబట్టి ఈ రోజు దాదాపు గా 21 వేల మంది భాషా పండితులు, పిఇటి టీచర్లకు మా ప్రభుత్వం ప్రమోషన్ కల్పిస్తే, ఈ రోజు ఉత్సాహంగా మన బిడ్డలకు మంచి చదువు చెప్పాలని సంకల్పం తీసుకొని పనిచేస్తా ఉన్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే అయినందుకు సార్థకత లభించినట్లు అయిందని విద్యార్థులతో కలిసి మొన్న భోజనం చేస్తుంటే, ఈ జన్మకి ఇది చాలు అనిపించిందని, అక్కడ గురుకులాల్లో చెదివే పిల్లల కళ్ళల్లో వెలుగు చూస్తే చాలా ఆనందం కలిగింది అని ఆయన చెప్పారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడితే మేము కూడా ఇలాంటి మంచి భోజనాన్ని మేము పెట్టలేమని వారు తెలిపారని, ప్రభుత్వం పిల్లలకు నెలలో ఆరు సార్లు నాన్ వెజ్ భోజనం, పండ్లు, గుడ్లు , రాగి జావా లాంటి బలవర్థకమైన ఆహారం అందిస్తుందని ఆయన తెలిపారు. ఎందుకు ఇన్నాళ్లు డైట్ చార్జీలు పెంచలేదని, సామాన్యుల పిల్లలు అంటే వీరికి లెక్క లేదని, వీరు ఢిల్లీ వైపు చూశారని ఆయన అన్నారు. మొట్టమొదటి సారిగా చాలా సంవత్సరాల తర్వాత పాఠశాల మొదలైన మొదటి రోజు , మొదటి వారంలోనే విద్యార్థులకు యూనిఫామ్ లను టెక్ట్స్ బుక్స్ అందించామని ఇది మా ప్రభుత్వానికి విద్య వ్యవస్థ అభివృద్ధి కి ఉన్న నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ ను మేము మెరుగు పరుస్తాం. లెర్నింగ్ ఔట్ కమ్ లో మనం 35 వ స్థానంలో ఉన్నాం, మన స్థానాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు ఒక మిషన్ తోటి మేము పనిచేస్తున్నాం అని ఆయన తెలిపారు. సుమారు 66% సొంత భవనాలు గురుకులాలకు లేవని , అద్దె భవనాల్లో, తాత్కాలిక భవనాల్లో ఉన్నాయని, మరి పది సంవత్సరాల లోపు మీకు కనబడలేదా, కేవలం ఒక్క సంవత్సరం లోనే మీరు ఇది చేయలేదు అది చేయలేదని గత పది సంవత్సరాల కాలంలో మీరు కాలయాపన చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒక్క సంవత్సరంలో జరిగిన 14,737 పాఠశాలలకు అకాడమిక్ స్టార్ట్ మొదలు కాకముందే 670 కోట్ల నిధులు ఇచ్చామని, మేము కూడా పోయి అక్కడ జరుగుతున్న చిన్న చిన్న పనులను సైతం పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం అని ఆయన స్పష్టం చేశారు. విద్యావ్యవస్థ లో మేము అధ్బుతమైన ఫలితాలను సాధిస్తామని మేము ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, వారు అధికారంలో ఉన్నప్పుడు జనతా గ్యారేజ్ పనులు చేయలేదు కానీ , ప్రతిపక్షం లోకి వచ్చిన తర్వాత జ్ఞానోదయం కలిగి జనతా గ్యారేజ్ అని చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మా ముఖ్యమంత్రి మా మంత్రులు, మా ఎమ్మెల్యేలం అందరం కూడా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్.బి.ఐ సహకారంతో డి.ఇ.ఎ. ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం





**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

వరంగల్ జిల్లా, కరిమాబాద్, మహిళ సమఖ్య కార్యాలయంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు,వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవెలి రాజు విచ్చేసి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఐ. ఓ. బి. బ్యాంక్ ఆర్. డి. ఓ. రమేష్ చైర్మన్ శోభారాణి లు మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, మాజీ వైస్ ఎం. పి. పి. శ్రీనివాస్ మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు అనిత, సావిత్రి, సి. ఎ. లు రవీందర్, రంజిత్ సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వరంగల్ జిల్లా మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్. ఎల్. సి. కోర్డినేటర్ భాస్కర చారి ల్, సంస్థ చైర్మన్ శోభారాణి లు మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సి. ఓ ప్రవీణ్, యూనియన్ బ్యాంక్ క్లర్క్ రవి మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు టి. ఎల్. ఎఫ్ అధ్యక్షులు కృష్ణవేణి, యమున, సావిత్రి, ఆర్. పి లు లత, మమత, ఎస్. బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్ గణేష్, ప్రణీత్ సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 135 మంది మత్స్యకారులకు స్కిల్ టెస్టులు.....

## మహబూబ్ నగర్ 5 గ్రామాలలో

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 20**



మహబూబ్ నగర్, దేవరకద్ర నియోజకవర్గంలోని 5 గ్రామాలలో ఉన్న 135 మంది మత్స్యకారులకు బుధవారం కోయిల్ సాగర్ ప్రాజెక్టు లో వృత్తి నైపుణ్యం పై స్కిల్ టెస్టులు నిర్వహించినట్లు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు తెలిపారు. మత్స్యశాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ రాధా రోహిణి రంగారెడ్డి జిల్లా ఏడి పూర్ణిమ పరిశీలికులుగా జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ మెంబర్ నాగరాజు సమక్షంలో ఈ స్కిల్స్ సంబంధించిన అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించేందుకు ఇవి ఉపయోగపడుతున్నట్లు వారు వెల్లడించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని బుద్ధారం, తెలుగు గూడెం, దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల, కప్పేట ,నంకరామయ్యవల్లి గ్రామాలకు చెందిన 135 మంది మత్స్యకారులకు ఈ టెస్టులు చేసినట్లు వారు తెలిపారు. వీరందరికీ సంగం సభ్యత్వం ఇప్పించి భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రుణాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో మొదటి కార్యక్రమమని వారు తెలిపారు. ఇకనుండి జిల్లాలోని మత్స్యకారులందరికి చేపల వేట, పట్టడం మొదల అంశాలపై శిక్షణలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి వృత్తి నైపుణ్య కార్యక్రమాలలో జిల్లాలోని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని వారు సూచించారు.

# కీర్తిసురేష్ దంపతులతో విజయ్ దళపతి

నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తిసురేశ్ -ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే.ఆంథోని తటిల్ హిందూ సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు. ఆ తర్వాత క్రిస్టియన్ సంప్రదాయంలో కూడా పెళ్లి చేసుకున్నారు. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తిసురేశ్ దంపతులకు ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా స్టార్ హీరో నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఫొటోలతోపాటు వెడ్డింగ్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు కలర్‌ఫుల్‌గా మెరిసిపోతున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో తో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. బేబిజాన్ కీర్తిసురేశ్‌కు హిందీలో తొలి సినిమా.



## తగ్గేదేలే.. బేబీజాన్ ప్రమోషన్‌లో మంగళసూత్రంతో కీర్తి సురేష్

బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్. నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది కీర్తిసురేశ్. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది బేబిజాన్ టీం. కాగా కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వెడ్డింగ్ తర్వాత కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా పక్కా ప్రొఫెషనల్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. రెడ్ డ్రెస్‌లో టీంతో కలిసి కనిపించగా.. మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి పెళ్లి తర్వాత కూడా సినిమాల విషయంలో ఏ మాత్రం తగ్గేదే లే అంటూ చెప్పకనే చెబుతోందంటున్నారు నెటిజన్లు, అభిమానులు, ఫాలోవర్లు. అంతేకాదు పెళ్లి తర్వాత వస్తున్న హిందీ డెబ్యూ సినిమా సక్సెస్ అవ్వాలని విష్ చేస్తున్నారు.





# అలాంటి అబ్బాయి కావాలి : రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప-2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది. రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి. అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడింది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# ఆకట్టుకుంటున్న వెంకీ సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.



# ఆర్ఆర్ఆర్ డాక్యుమెంటరీకి అడ్వాన్స్ ఓపెన్

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్- బిహైండ్ అండ్ బియాండ్'అంటూ రాబోతున్న ఈ డాక్యుమెంటరీ డిసెంబర్ 20న నేరుగా ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదల కానుంది. అయితే ఇప్పటికే ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా.. మంచి వ్యూస్ దక్కించుకుంది. అయితే రేపు ఈ డాక్యుమెంటరీ విడుదల కానుండగా.. బుక్ మై షోలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. వీటి టికెట్ ధరలు చూసుకుంటే.. రూ.200 నుంచి రూ.300 వరకూ ఉన్నాయి. మరోవైపు ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.



# మొగిలయ్య మృతిపై సీఎం రేవంత్ సంతాపం

బలగం సినిమాలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటని సీఎం పేర్కొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కి) వాయిస్తూ ఆయన సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివన్నారు. తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని తెలిసిందే.